అసెంబ్లీ ఎన్నికల్లో..

నూతనోత్తేజం



ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కును ఉపయోగించుకొనేందుకు యువతీ యువకులు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యువత పాత్ర కీలకంగా ఉంది. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిది. భవిష్యత్ తరాల అభివృద్ధి.. యువత వేసే ఓటుపైనే ఆధారపడి ఉంది. ఇప్పటికే పలు పార్టీ నాయకులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి మరీ వారిని ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సారి యువత ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి ఉండాల్సిందే.

- తల్లాడ

- కొత్తగా ఓటు వేయనున్న యువతీ, యువకులు
- ఓటే వజ్రాయుధం
- అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టేందుకే సుముఖత

యువతకు అవకాశాలు కల్పించాలి..



ఓటు హక్కు ఉపయోగించుకుంటున్న యువతకు ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాలి. కొత్తగా వచ్చిన మా లాంటి వాళ్ల అభివృద్ధిలో పాలు పంచుకొనేందుకు అవకాశం కల్పించాలి. ఓటుతోనే రాతను మార్చవచ్చు.

– షేక్ యాసిన్, తల్లాడ

ఆనందంగా ఉంది..



కొత్తగా ఈ సంవత్సరం ఓటు రావడం ఆనందంగా ఉంది. ఓటు వేసి మంచి నాయకుడిని ఎన్నుకోవాలనుకుంటున్నా. ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేస్తేనే దానిక సార్ధకత చేకూర్చినట్లవుతుంది. తెలంగాణాను అభివృద్ధి చేసేవారికే పట్టం కడతాం.

– కె.విజయలక్ష్మి, తల్లాడ

ఓటు విలువైనది..



ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఎంతో విలువైనది. అటువంటి ఓటు రావడం నాకు సంతోషంగా ఉంది. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లభించింది. 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేస్తాను.

– బొగ్గుల ప్రసన్న, కుర్నవల్లి

అభివృద్ధి చేసే వారికే ఓటేస్తా..



సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి చేసే వారికే ఓటేస్తా. తొలిసారి వచ్చిన ఓటును రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఉండాలనుకుంటున్నా. ఓటుకున్న విలువ గొప్పది. సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేయాలి.

– గరిడేపల్లి అనిత, తల్లాడ

వజ్రాయుధం..



ఓటు వజ్రాయుధం లాంటిది. యువతీ, యువకులు వేసే ఓటుపైనే ప్రభుత్వం ఏర్పాటు కీలకంగా కానుంది. తొలిసారి ఓటొచ్చిన తాను మంచి నాయకుడికే ఓటేస్తా. సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకొంటాం.

– షేక్ సైద్‌మియా, అన్నారుగూడెం

బీఆర్‌ఎస్‌ది ఆదుకునే తత్వం



కల్లూరు: చెన్నూరు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర



కల్లూరురూరల్: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సండ్ర, నాయకులు

కల్లూరు/కల్లూరురూరల్: బీఆర్‌ఎస్ పార్టీ, బీఆర్‌ఎస్ నాయకులలో పేదలను ఆదుకునే తత్వం ఉంటుందని ఆ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. 15 ఏళ్లుగా మీ మధ్యనే ఉంటూ మీ సంక్షేమం కోసం పాటు పడ్డానని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమానికై సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. దళితబంధుపై అపోహలొద్దని.. ఖచ్చితంగా అమలు చేసి తీరుతానన్నారు. కాంగ్రెస్ నాయకులు మాయమాటలు, మోసకారి తనంతో మీ ముందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని ప్రజలను కోరారు. అదే విధంగా కల్లూరులోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. భవిష్యత్‌లో కల్లూరును మున్సిపాలిటీ చేస్తానని, జిల్లాలో ఆర్యవైశ్యులకు ప్రోటోకాల్‌తో ఉన్న పదవులు ఇచ్చానని అన్నారు. కల్లూరుకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని, ఇప్పటికే స్టేడియం నిర్మాణం పూర్తి అయ్యిందని, 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్, కల్లూరు సర్పంచ్ నీరజ, ఎంపీపీ రఘు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ అధ్యక్షులు రామారావు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రఘు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇస్మాయిల్, కల్లూరు సొసైటీ అధ్యక్షుడు బోబోలు లక్ష్మణరావు, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు రామకృష్ణ, ప్రసాద్, పలువురు సర్పంచ్‌లు లక్ష్మీకాంతమ్మ, రత్తమ్మ, రాధమ్మ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరిక..

ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరాయి. మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, షేక్ జానీపాషా, షేక్ ముస్తఫాతో పాటు పలువురు యువకులు బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. వీరికి బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కొండూరు సుధాకర్, లక్కినేని రఘు, కొరకొప్పు ప్రసాద్, పెద్ద బోయిన దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భట్టితోనే మధిర అభివృద్ధి సాధ్యం



మధిర: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పార్టీలో చేరిన వారితో మల్లు నందిని, నాయకులు

మధిర/తల్లాడ: మధిర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కను గెలిపించాలని కోరుతూ ఆయన తనయుడు మల్లు సూర్యవిక్రమాదిత్య, సతీమని మల్లు నందిని తెలిపారు. సోమవారం మధిర, తల్లాడ మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్ద ఆయా పార్టీల సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మల్లాది హనుమంతరావు, బెజవాడ రవిబాబు తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. అదే విధంగా రాయపట్నం గ్రామంలో మల్లు నందిని సమక్షంలో బీఆర్‌ఎస్ నుంచి 70 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. భట్టి విక్రమార్కపై నమ్మకంతోనే పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో భట్టి ఘనవిజయం సాధిస్తారని తెలిపారు. భట్టి విక్రమార్క రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కోనా ధనికుమార్, నాయకులు హనుమంతరావు, సుధాకర్, శ్రీనివాసరావు, టీవీ రెడ్డి, వెంకటకృష్ణ, నవీన్ రెడ్డి, నాగార్జున, వంశీ, రామారావు, రామరాజు, కోటేశ్వరరావు, రవికుమార్, వెంకటేశ్వరరెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కిషోర్, హరిబాబు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు గోపాలరావు, ఉద్దండయ్య, వంశీకృష్ణ, నాగార్జున, కిరణ్, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు డేవిడ్, సురేష్, సాంబయ్య, రేణుక, కష్ణకుమారి, శ్రీనివాసరావు, నాగభూషణం, బోసు, సుగుణరావు, జంపయ్య, యడవల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, వీరబాబు, లక్ష్మి, పాల్గొన్నారు.

భట్టికి మద్దతు ప్రకటించిన నాయకులు..

చింతకాని: మండలంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం టీడీపీ మండల నాయకులు భట్టికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు నున్నా తాజుద్దీన్ మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయనందున పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు మండలంలో భట్టి విక్రమార్కకు మద్దతు ఇస్తున్నామన్నారు. భట్టి విక్రమార్కకు మద్దతు ప్రకటించినందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ టీడీపీ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు భాస్కర్, గోవిందరావు, గోపి, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, గోపాలరావు, రామారావు, వెంకటేశ్వర్లు, రవి, సత్యనారాయణ, దుర్గాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం



ఏన్కూరు: బ్యాలెట్ బాక్స్‌లు తీసుకువెళుతున్న అధికారులు



కొణిజర్ల: చిన్నమునగాలలో..



వైరాలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న దివ్యాంగుడు ఇబ్రహీం

వైరా/కొణిజర్ల/ఏన్కూరు: వైరా నియోజకవర్గంలోని దివ్యాంగులు, 85 ఏళ్ల పైబడిన వృద్ధులు ఇంటి వద్దే తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని ఆర్‌ఓ బి.సత్యప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా వైరాలో ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గంలోని 5 మండలాల్లో 230 మందిని ఇంటి వద్దనే ఓటు వేసేందుకు అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. కావున వైరా బ్రాహ్మణపల్లిలో దివ్యాంగుడు షేక్ ఇబ్రహీం కుటుంబ సభ్యుల సహకారంతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా కొణిజర్ల మండలంలోని ఎంపీడీఓ కె.మహాలక్ష్మి, తహసీల్దార్ హుస్సేన్, ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి ఓటు ప్రక్రియను ప్రారంభించారు. చిన్నమునగాలలోని పాపగంటి లక్ష్మమ్మ అనే శతాధిక వృద్ధురాలితో ఎంపీడీఓ మహాలక్ష్మి ఓటు వేయించారు. ఏన్కూరు మండలంలోని 12 గ్రామాల్లో ఎంపీడీఓ కృష్ణ ఆధ్వర్యంలో వృద్ధులు, దివ్యాంగుల చేత తొలిరోజు 20 ఓట్లు వేయించారు. కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఆలయ కమిటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రామ్మూర్తి

కారేపల్లి: కారేపల్లిలోని ఇల్లందు రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ సోమవారం సమావేశమైంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మోజు రామ్మూర్తి మాట్లాడుతూ.. వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం విశ్వబ్రాహ్మనుల సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో 70 శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు. దేవాలయం పూర్తి స్థాయిలో రూపు దిద్దుకునేందుకు దాతలు ముందుకొచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో దేవాలయ కమిటీ బాధ్యులు వేములూరి కోటాచారి, అద్దంకి వీరభద్రాచారి, పోలోజు రామాచారి, అనంతోజు లక్ష్మణాచారి, గుండోజు కృష్ణయ్యచారి, కల్లూరి నాగాచారి, తంగేళ్లపల్లి వెంకటేశ్వరచారి, ఉపేంద్రచారి, శ్రీరామోజు రామాచారి, జానకి రామయ్య, వెంకటాచారి, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రం ప్రారంభం

తల్లాడ: తల్లాడలో సీసీఐ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైరా మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్.ప్రసాద్ అన్నారు. సోమవారం తల్లాడలో భాగ్యలక్ష్మి జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన పత్తిని తీసుకొస్తే నిబంధనల మేరకు మద్దతు ధర కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సీనియర్ అసిస్టెంట్ గీతాబాయి, ప్రభుదాసు, పాషా, బీరయ్య పాల్గొన్నారు.



తల్లాడలో సీసీఐ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైరా మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రసాద్

క్లుప్తంగా

ఓటరు అవగాహన ర్యాలీ



ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

సత్తుపల్లి: ఓటర్లను చైతన్య పరిచేందుకు స్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రాంగణం నుంచి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులు, అధ్యాపకులు బ్యానర్లు చేపట్టి ఓటు విలువను, శక్తిని చాటేలా నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, కోఆర్డినేటర్స్ రామచంద్రరావు, రాంబాబు, అధ్యాపకులు, వినోద్‌కుమార్, బంగారి, మధు, నరీమ్, రవికుమార్, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, పీర్ సాహెబ్, శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.50 వేల విలువైన రుద్ర ముఖ బహుకరణ



రుద్ర ముఖ బహుకరిస్తున్న భక్తులు

తల్లాడ: తల్లాడ రామలింగేశ్వర దేవాలయానికి రూ.50 వేల విలువైన ఇత్తడి రుద్ర ముఖను సోమవారం మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన ముక్కెర పద్మావతి, జగదీష్‌రెడ్డి, వెదురు చంద్రారెడ్డిలు బహుకరించారు. ముక్కెర శ్రీనివాసరెడ్డి, నరేందర్‌రెడ్డి జ్ఞాపకార్థం రుద్రముఖమును ఆలయ ప్రధాన అర్చకులు కంచెల సతీష్ శర్మకు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా అభిషేకాలు

కారేపల్లి: కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని కారేపల్లిలోని శ్రీవిఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ స్వామి (శివాలయం), కారేపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో కొలువుతీరిన శివలింగాలకు భక్తులు శివాభిషేకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో శివాలయాలు భక్తులతో సందడిగా మారింది.



పెద్దమ్మ తల్లి ఆలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు



కోతులకు ఆవాసంగా మారిన చెట్లు

చెట్లకు గండం వచ్చింది !



సత్తుపల్లి: ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న డిమాండ్లతో నేతలు నోరెళ్లబెట్టాల్సివస్తోంది. సత్తుపల్లి పట్టణంలో కోతుల బెడదను నివారించేందుకు చెట్లను తొలగించాలని స్థానికులు ఎన్నికల ప్రచారానికి వచ్చిన నేతలను కోరుతుండటంతో ఏం చెప్పాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. పర్యావరణ పరిరక్షణకు చెట్ల ప్రాధాన్యత అవసరమని, చెట్లు తొలగించటం సాధ్యం కాదనే విషయాన్ని చెప్పటానికి కూడా సంశయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెట్లు ఉండడంతో కోతులు ఇళ్లల్లోకి దూరి నిత్యావసరాలను, భోజనాలను చిందరవందర చేస్తున్నాయని గ్రామస్తులు నేతలకు విన్నవిస్తున్నారు. ఓ వార్డులో ప్రచారంలో ఉన్న బండి పార్థసారధిరెడ్డికి ఈ విషయాన్ని తెలియజేయగా.. చెట్లను తొలగించడం చట్ట విరుద్ధమని, కోతుల నివారణకు అటవీశాఖ అధికారుతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి సర్దిచెప్పారు.

మీ ఇంటి ఆడపడుచులా ఆదరించండి..

పెనుబల్లి: స్థానికురాలినైన తనను మీ ఇంటి ఆడపడుచుగా ఆదరించాలని సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి కోరారు. సోమవారం పెనుబల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి రోడ్ షో ద్వారా పర్యటించి తనను గెలిపించాలంటూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, రామారావు, కృష్ణవేణి, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మనోహర్ నాయుడు, కాంతయ్య, శ్రీనివాసరావు, వెంకయ్య, ప్రకాశ్, చెన్నారావు, మల్లేయ్య, రాజ తదితరులు పాల్గొన్నారు.

సేవచేసే అవకాశం కల్పించండి..

ఏన్కూరు: చేతిగుర్తుకు ఓటు వేసి ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించాలని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గార్లఒడ్డు శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో సోమవారం పూజలు నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోట్ల నాగేశ్వరావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణప్రసాద్, గుత్త వెంకటేశ్వరరావు, స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు, ఉప్పెర్ల ఆనందప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం విస్తృత ప్రచారం..

బోనకల్: మండలంలోని జానకీపురం, చిన్నబీరువల్లి, సీతానగరం, రాపల్లి, బ్రాహ్మణపల్లి, రామాపురం, గార్లపాడు గ్రామాల్లో సీపీఎం అభ్యర్థి పాలడుగు బాస్కర్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబు, బాస్కర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి పాలడుగు బాస్కర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్ పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి తరుపున..

ఎర్రుపాలెం: మధిర సీపీఎం అభ్యర్థి పాలడగు భాస్కర్‌ను గెలిపించాలని సీఐటీయూ ఆల్ ఇండియా కోశాధికారి సాయిబాబా కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజారావు, రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, దివ్వెల వీరయ్య, సగుర్తి సంజీవరావు, గామాసు జోగయ్య, నాగులవంచ వెంకటరామయ్య, కోటి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

తల్లాడలో సీపీఎం అభ్యర్థి భారతి ప్రచారం..

తల్లాడ: తల్లాడలో సోమవారం సత్తుపల్లి సీపీఎం అభ్యర్థి మాచర్ల భారతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. నిత్యం ప్రజల పక్షాన పోరాడే సీపీఎంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, ఫకీరమ్మ, నాగమణి, నరేష్, మస్తాన్, మోహన్‌రావు, పులి వెంకటనరసయ్య పాల్గొన్నారు.

కల్లూరురూరల్: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సత్తుపల్లి సీపీఎం అభ్యర్థి మాచర్ల భారతి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ సీపీఎం మేనిఫెస్టోను అందించారు. కార్యక్రమంలో నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు, ఐద్వా నాయకురాలు కృష్ణవేణి, కార్మిక సంఘ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పార్టీలను ఓడించండి..

తల్లాడ: ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పార్టీలను ఓడించాలని సత్తుపల్లి సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా అభ్యర్థి బీరెల్లి లాజర్ అన్నారు. సోమవారం మండలంలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు షేక్ లాల్ మియా, జానీ, వీరభద్రం, పుల్లమ్మ పాల్గొన్నారు.

సత్తుపల్లిలో బీజేపీ సత్తా చాటాలి..

తల్లాడ: సత్తుపల్లి నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని సత్తుపల్లి బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. తల్లాడ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు, రాయల రమేష్, ఎల్లంకి సుదాకర్, వేముల వెంకటరామయ్య, బత్తుల పవన్, నవీన్, తెనాలి దినేష్, వేణు, అనూష, సాయిచంద్ పాల్గొన్నారు.